RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 352 | ఆదివారం 5 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి..

- మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు
- శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి
- విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు
- ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం
- రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( ఈరోజు(శనివారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వార్త 2లో






## పుదుచ్చేరి రాష్ట్ర హోదాకు టీవీకే కృషి: విజయ్

కేంద్రంలో ఏళ్ల తరబడి అధికారంలో ఉన్నప్పటికీ పుదుచ్చేరి కి రాష్ట్ర హోదా కల్పించడంలో జాతీయ పార్టీలు విఫలమయ్యాయని బీజేపీ, కాంగ్రెస్‌పై టీవీకే చీఫ్ విజయ్ విమర్శలు గుప్పించారు. పుదుచ్చేరికి చట్టబద్ధంగా పూర్తి స్థాయి రాష్ట్ర హోదా సాధించేందుకు టీవీకే నూటికి నూరు శాతం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

వార్త 2లో




## ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక వాయిదా.. బీజేపీ, బీఆర్ఎస్ సీరియస్

జిల్లాలో ఉత్కంఠ రేపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడంపై బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించారు. ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు.

వార్త 2లో



## క్యాంపు కార్యాలయంపై దాడిని పోలీసులు ఎందుకు అడ్డుకోవట్లేదు? : హరీశ్ రావు

వార్త 2లో

## ట్రంప్ నియంత్రణలో మోదీ, ఆయన నియంత్రణలో పినరయి...




### రాహుల్ విసుర్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ( మరోసారి విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, అత్యంత అవమైనకరమైన విషయం ఏమిటంటే ట్రంప్‌ను 'సర్' అని ఆయన పిలుస్తారని చెప్పారు. మోదీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని విమర్శించారు. మోదీని ట్రంప్ నియంత్రిస్తున్నట్టే పినరయి విజయన్‌ను మోదీ నియంత్రిస్తున్నారని అన్నారు. కేరళంలోని ఇడుక్కిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, బీజేపీతో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కుమ్మక్కయిందని ఆరోపించారు.

## సీఐడీ ముందుకు పాడి కౌశిక్ రెడ్డి.. విచారణ ప్రారంభం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారు. ఈరోజు(శనివారం) హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకున్నారు. కౌశిక్ రెడ్డితో పాటు ఆయన సతీమణికి కూడా సీఐడీ నోటీసులు ఇచ్చింది. దీంతో ఎమ్మెల్యే భార్య కూడా సీఐడీ విచారణకు హాజరయ్యారు. ఎమ్మెల్యేను సీఐడీ డీఎస్పీ రంగస్వామి విచారిస్తున్నారు. జనవరి 29న సమక్క – సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారంటూ ఎమ్మెల్యేపై కేసు నమోదు అయ్యింది. కౌశిక్ రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు.





# ట్రంప్ నియంత్రణలో మోదీ, ఆయన నియంత్రణలో పినరయి... రాహుల్ విసుర్లు

ఇడుక్కి: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ( మరోసారి విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, అత్యంత అవమైనకరమైన విషయం ఏమిటంటే ట్రంప్‌ను 'సర్' అని ఆయన పిలుస్తారని చెప్పారు. మోదీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని విమర్శించారు. మోదీని ట్రంప్ నియంత్రిస్తున్నట్టే పినరయి విజయన్‌ను మోదీ నియంత్రిస్తున్నారని అన్నారు. కేరళంలోని ఇడుక్కిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, బీజేపీతో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కుమ్మక్కయిందని ఆరోపించారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్, లెఫ్ట్ ఫ్రంట్ మధ్య సంబంధాలను ఇవాళ ప్రతి ఒక్కరూ చూడొచ్చు. లెఫ్ట్ ఫ్రంట్‌లో సిద్ధాంతాల కోసం ఎళ్లతరబడి పనిచేసిన అవకాశవాదులు కాని కొందరు ఇప్పుడు తమను పార్టీ వంచించిందని ఆవేదన చెందుతున్నారు' అని రాహుల్ తెలిపారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్‌తో కుమ్మక్కయినందునే ఎల్‌డీఎఫ్ తన వామపక్ష భావజాలాన్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ఎప్పుడూ సైద్ధాంతిక ప్రత్యర్థిగా ఎల్‌డీఎఫ్‌తో పోరాడేదని, ఇప్పుడు ఎల్డీఎఫ్ మారిపోయిందని, ఎల్‌డీఎఫ్‌లో 'లెఫ్ట్' అనేదే లేదని, ఎన్నికల తర్వాత అందులో ఏదీ మిగలదని అన్నారు.కేరళలోని ప్రభుత్వాన్ని ఒక చీకటి శక్తి ప్రభావితం చేస్తోందని, అది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలపై దాడి చేస్తోందని పరోక్షంగా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి మోదీ ఏ రాష్ట్రానికి వెళ్లిగా మతం, ఆలయాలు గురించి మాట్లాడతారని, కేరళ అంశాల విషయానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పరని శబరిమల బంగారం కేసును ప్రస్తావిస్తూ అన్నారు. ఎల్‌డీఎఫ్‌కు హెల్ప్ చేయాలని ఆయన అనుకోవడమే అందుకు కారణమని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతున్నందున తనపై చాలా కేసులు పెట్టారని, ఇంటరాగేట్ చేశారని, అయినా కూడా తాను వెనుదీయలేదని చెప్పారు. మోదీ ప్రతిరోజూ తనపై విమర్శల దాడి చేస్తారని, కానీ కేరళ సీఎం గురించి కానీ, ఆయన కుటుంబం గురించి కానీ ఒక్క మాట మాట్లాడరని అన్నారు. జాతీయ అంశాలపై మోదీని ఎల్డీఎఫ్ ఎప్పుడూ సవాలు చేయకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. ఏప్రిల్ 9న కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# పుదుచ్చేరి రాష్ట్ర హోదాకు టీవీకే కృషి: విజయ్

పుదుచ్చేరి: అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్రంలో ఏళ్ల తరబడి అధికారంలో ఉన్నప్పటికీ పుదుచ్చేరి కి రాష్ట్ర హోదా కల్పించడంలో జాతీయ పార్టీలు విఫలమయ్యాయని బీజేపీ, కాంగ్రెస్‌పై టీవీకే చీఫ్ విజయ్ (ఎఱఖఎ) విమర్శలు గుప్పించారు. పుదుచ్చేరికి చట్టబద్ధంగా పూర్తి స్థాయి రాష్ట్ర హోదా సాధించేందుకు టీవీకే నూటికి నూరు శాతం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారంనాడిక్కడ జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. పుదుచ్చేరిలోని డీఎంకే-కాంగ్రెస్ కూటమిని 'అయోమయ కూటమి'గా విజయ్ అభివర్ణించారు. ఏఐఎన్ఆర్‌సీ-బీజేపీ కూటమి శక్తిహీనంగా మారిందని చెప్పారు. టీవీకే విజిల్ గుర్తుకు ఓటు వేసి తమ పార్టీగా మద్దతుగా నిలవాలని, కేవలం ఒక్క వేలితో రాజకీయ మార్పు (వన్ ఫింగర్ రివల్యూషన్) తీసుకురా వాలని ప్రజలను కోరారు. తమ పార్టీ అభ్యర్థులు ప్రజలకు అండగా నిలబడతారని తెలిపారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

### రూ.25 లక్షల ఆరోగ్య బీమా

టీవీకే అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని, పేదరికపు రేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. పుదుచ్చేరి యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ ఆర్ట్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పుదుచ్చేరి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, సురక్షితమైన, పారదర్శక పాలనను అందిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# అమెరికాకు దెబ్బ మీద దెబ్బ..

### యూఎస్ ఎమ్‌క్యూ -1 డ్రోన్‌ను కూల్చేసిన ఇరాన్..

టెహ్రాన్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం మరింత పెరుగుతోందే కానీ, తగ్గటం లేదు. ఇజ్రాయెల్, అమెరికాలు ఇరాన్‌పై విరుచుకుపడుతు న్నాయి. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసే విధంగా దాడులు చేస్తున్నాయి. ఇరాన్ ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలకు గట్టిపోటీ ఇస్తోంది. ఇజ్రాయెల్, అమెరికాలపై పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. ఆ దేశాల దాడులను సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ఈ నేపథ్యంలోనే అమెరికాకు చెందిన రెండు ఫైటర్ జెట్‌లను శుక్రవారం కూల్చేసింది.అమెరికాకు చెందిన అమెరికన్ ఏ -10 యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేసింది. శుక్రవారం స్ట్రైట్ ఆఫ్ హోర్ముజ్ దగ్గర అమెరికన్ ఏ-10 యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేసిందని తస్‌నిమ్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. అమెరికన్ ఏ -10తో పాటు ఎఫ్15-ఈ స్ట్రైక్ ఈగిల్ యుద్ధ విమానాన్ని కూడా ఇరాన్ కూల్చేసింది. తాజాగా, అమెరికాకు చెందిన ఎమ్‌క్యూ-1 డ్రోన్‌ను ఇరాన్ కూల్చేసింది. ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో ఎమ్‌క్యూ-1 డ్రోన్‌ను అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ సాయంతో ఐఆర్‌జీసీ కూల్చేసిందని ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

# ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక వాయిదా.. బీజేపీ, బీఆర్ఎస్ సీరియస్

నిర్మల్ జిల్లా: జిల్లాలో ఉత్కంఠ రేపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడంపై బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించారు. ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు. బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి సరిపడా కోరం ఉన్నప్పటికీ.. ఎన్నికను అధికారులు వాయిదా వేయడంపై మండిపడుతున్నారు. దీంతో ఆగ్రహించిన ఇరుపార్టీల కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. వారికి మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జాన్సన్ నాయక్ ఆందోళనలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వచ్చి ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికను నిర్వహించాలని, లేదంటే చనిపోయే వరకూ ఇక్కడే కూర్చుంటామని వారు తేల్చి చెప్పారు. అలా కాకుంటే హైదరాబాద్ ఎన్నికల సంఘం వద్ద ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులకు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నిక ఎలా వాయిదా వేస్తారని కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ నిరసన కారణంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఖానాపూర్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బొప్పారావు సత్యవతి కళ్లు తిరిగి పడిపోయారు. ఆమెను తోటి కౌన్సిలర్లు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా పడినప్పటికీ నేడు మరో రెండు మున్సిపాలిటీలకు ఎన్నికలు సజావుగా జరిగాయి. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్- సీపీఐ కూటమి దక్కించుకుంది. చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గుడిసెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐ అభ్యర్థి సరిత ఏకగ్రీవం అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేకపోవడంతో ఎన్నికకు దూరంగా ఉంది. అలాగే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్, బీజేపీ కైవసం చేసుకున్నాయి. చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ అభ్యర్థి శ్యామల ఎన్నికయ్యారు.

# బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి..

### మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు

### శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి

### విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు

### ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం

### రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( ఈరోజు(శనివారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# వీధికుక్కల మృత్యుఘోష

## సుమారు 200 కుక్కలపై విషప్రయోగం..పూడ్చివేత

## ఆ గ్రామంలో ఆయన ఎంత చెపితే అంత ఆయన మాటే అధికారుల మా( మూ)ట

మిర్యాలగూడ, అన్వేషనేత్రం ఏప్రిల్ 4:

గ్రామంలో ఏదైనా సమస్య వస్తే మనకు ముందుగా మీకు గుర్తుకు వచ్చేది ఎవరు...? ఆ గ్రామ ప్రజా ప్రతినిధి కానీ ఆ నాయకుడే ఇప్పుడు సమస్యగా మారితే...ప్రజలు ఎవరితో చెప్పుకోవాలి. కాపాడవలసిన అతనే ఒక ఖాల యముడు అయ్యాడు.నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో వీధి కుక్కలకు విషప్రయోగం చేసి సుమారు 200 లకు పైగా చంపి పాతిపెట్టారు.. ఇలా కుక్కలను చంపి పాతి పెట్టడం ఏంటి అని ప్రశ్నించిన గ్రామంలోని కొంతమంది ప్రజలను సర్పంచ్ వారిపై దౌరుసుగా ప్రవర్తించారు.నాకే ఎదురు చెబుతారా ఎంత ధైర్యం మీకు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి నాకు ఎవరు వచ్చి చెబుతారో నేను కూడా చూస్తాను అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు.అట్టి విషయన్నీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన ప్రజలు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా ఇక తప్పదు రా బాబు అన్నట్లుగా అధికారులు గ్రామానికి వచ్చి ఎలాంటి సర్వే చేయకుండా అక్కడ ఉన్న ప్రజలు ఇది అన్యాయం అని చెబుతున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా అధికారులు సైతం ఆ నాయకుడికి తలవంచి తను ఇచ్చిన తాంబూలం పుచ్చుకొని సర్పంచ్ చెప్పిన విధానంగా వారికి అనుకూలంగా పంచనామా చేసి వెళ్లారు.ఇదేమిటని ప్రశ్నించగా వారి వెనక శాసనసభ్యులు ఉన్నారు. సర్పంచ్ చెప్పిన స్టేట్మెంట్ ని మేము రాసుకొని పోతాము దానిని ఫైనల్ చేస్తాము...వారిని కాదని మేము ఏం చేయలేము అంటూ చేతులెత్తేశారు. మీరు కావాలంటే మరొకసారి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లండి అంటూ హేళనగా మాట్లాడిన తీరును ఆశ్చర్యానికి గురిచేసింది.గ్రామంలో ఉన్నటువంటి మూగజీవులకే రక్షణ లేనప్పుడు ఇక సామాన్య ప్రజలకి ఎలా రక్షణ కల్పిస్తారు అంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మూగజీవాలను చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.







వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జలీల్ పాషా కు డిసిసి ప్రధాన కార్యదర్శి పదవి వచ్చిన సందర్భంగా తన ఇంటికి వెళ్లి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్స్ వార్డ్ మెంబర్ చేవెళ్ల బాలయ్య బాబు మరియు ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆకారపు అరుణ్ చేవెళ్ల మల్లయ్య నవీన్ శ్రీకాంత్ గౌడ్ భాను భాస్కర్ సురేష్ శ్రీధర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న మడికొండ బ్రదర్స్...

పరకాల పట్టణంలో పరకాల మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం "రన్ ఫర్ జీసస్" (ఏసుతో నడక) కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కమిటీ ఎస్సీ విభాగం వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ హాజరై క్రైస్తవ సోదర, సోదరీమణులకు "గుడ్ ఫ్రైడే" మరియు "ఈస్టర్" పండుగ శుభములు, శుభాకాంక్షలు తెలియజేసినారు. ప్రధాన రహదారి ఎల్ఐసి ఆఫీస్ నుండి పరకాల ఆర్టీసీ డిపో వరకు పెద్ద ఎత్తున దైవజనులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, పరకాల పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్ఎల్ దేవదాస్, సెక్రటరీ శ్యాంపాల్, అడ్వైజర్లు సాల్మన్, డేవిడ్ పాల్ , ఆర్.ఎస్ పాల్, సత్యం పాస్టర్, మహేందర్ పాస్టర్, సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చ్ ఫాదర్ రెవరెండ్. సుధాకర్ గారు, మిషనరీ ఇంచార్జ్ రెవరెండ్. ప్రతీష్ బాబు గారు, జయరాజు, ఎలిషా, మనోహర్ పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరైనారు.






వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లక్ష్మీకాంత్ నగర్ లో విద్యుత్ స్తంభాలు చాలా శిథిలావస్థ కు చేరడంతో వాటి స్థానంలో కొత్తగా 6 విద్యుత్ స్తంభాలు వేయాలని అలాగే త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎక్స్ వార్డ్ మెంబర్ చేవెళ్ల బాలయ్య బాబు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రం తీసుకున్న అధికారులు ఇట్టి కరెంటు సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

## కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం

యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్ చేతుల మీదుగా కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేస్ అనిల్ యాదవ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రేస్ అనిల్ యాదవ్ జిల్లాలో యాదవులు బీసీల సామాజిక రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందుకు వారి సేవలను గుర్తించి వారికి యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తూ యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ జారీ చేయనైనది. ఈ సందర్భంగా రేస్ అనిల్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియమించినందుకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్ సహకరించి యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్ పాలవెని పోచ మల్లు యాదవ్ భాష వేణి తిరుపతి యాదవ్ గొర్ల కొమురయ్య యాదవ్ వారి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసే యాదవులు బీసీలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బీసీలను సంఘటిత పరిచి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొర్ల కొమురయ్య యాదవ్, సంఘ లక్ష్మణ్ యాదవ్, భాష వేణి తిరుపతి యాదవ్ ,ఆడితం రాజయ్య యాదవ్, కుక్కల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుండి నూతనంగా కాలేశ్వరం, యాదగిరిగుట్టకు నూతన బస్సు సర్వీస్ లను భక్తులకు ఇబ్బంది ఉన్నదుంన ఆర్ టీ సి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో ఆర్ టీ సి ఏమ్ డి తో మాట్లాడి బస్సు లు అలాట్మెంట్ చేయుంచి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ప్రారంభించడం జరిగిందిలిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తము చేసినారు








నకిరేకల్ నియోజకవర్గం :-

చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన వడ్డేపల్లి శ్రీశైలం గారి జన్మదినం సందర్భంగా, కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాగాయిని ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, వారి భవిష్యత్తు అభివృద్ధికి శుభాకాంక్షలు తెలియజేశారు..





















పుదుచ్చేరి

పుదుచ్చేరిలోని ఓర్లిన్ పేట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంకై విచ్చేసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పొన్నం ఎన్నికల ప్రచారం మరియు పార్టీ విజయం కోసం తీసుకుంటున్న చర్యలను వివరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంతే కాకుండా ఆయన జవిత మంతా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ఉన్నంత బావాలు వ్యక్తి పుడిది చ్చేరి లో అక్కడ ఉన్న నాయకులతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఉచ్చాహంగా పాల్గొన్నానీ తెలియజేసినారు






కోమటిరెడ్డి అనుచరుడు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 41 వ డివిజన్ కార్పొరేట్ ఆత్మీయ సోదరుడు కేసాని వేణుగోపాల్ రెడ్డికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు..



ఈరోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల కమిటీ తరపున ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ గారు తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ మందుల సామేలు గారికి ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్టుపాక అశోక్ గారు, సూరారపు జలంధర్ గారు జగదీష్ గారు పాల్గొనడం జరిగింది



ఈరోజు బాబు జగ్జీవన్ రామ్ 119వ ఉత్సవాలకు కార్పొరేషన్ చైర్మన్ గౌరవ నాగరికరి ప్రీతం అన్నగారికి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాలు కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ గారు మరియు ఎతీజాం నాయకులుచిట్టుపాక అశోక్గారు,కూరపాటి జగదీష్ గారు, సూరారపు జాలెంధర్ గారు




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక


## సంపాదకీయం...


# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%ౌ% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%ౌ% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ౌ% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ౌ% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ౌ% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.




# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఓల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఓ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఓ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ౌ% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఓ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఓగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఓగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఓ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఖుం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఓగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఓగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఓ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# అత్యాధునిక వసతులతో ఫంక్షన్ హాల్ ప్రారంభం





**సూర్యాపేట, ఏప్రిల్ 4, అన్వేషనేత్రం :**

హైదరాబాద్ తరహాలో అత్యాధునిక వసతులతో, సకల సౌకర్యాలతో సూర్యాపేట లో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 11వ వార్డు పిల్లలమర్రి స్టేజి సమీపంలో రుద్రంగి ఏసీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రం ఏర్పాటు తర్వాత సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నిర్వాహకులు రుద్రంగి సురేష్ మంజుల మాట్లాడుతూ పార్కింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్, అత్యాధునిక సౌకర్యాలతో అన్ని వసతులు కల్పించామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి అర్చకులతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ను ఎంతో వైభవంగా నిర్వహించారు. భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణము తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ చల్లమల్ల నర్సింహ, రమేష్, నిమ్మల శ్రీను, ఉప్పల ఆనంద్, ఎల్గూరి ఇందిర వీరయ్య గౌడ్, గునగంటి హేమసతీష్, అబీద్, కక్కిరేణి శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.





దేవరకద్ర నియోజకవర్గం : చిన్నచింతకుంట మండలం : స్నేహ ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, దేవస్థానం వద్ద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి గారు.

# పాలమూరు ప్రజల పాలిట శనీశ్వరుడు హరీష్ రావు : దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి

నిన్న కొడంగల్ నియోజకవర్గం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీమంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి గారు, ఈ సందర్భంగా జియంఆర్ గారు మాట్లాడుతూ...

కొడంగల్ కు విహారయాత్రకు వచ్చిన మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి పోయిండు.అబద్ధాల పునాదులపై పుట్టి ఆరు గ్యారెంటీలపై అసత్య ఆరోపణలు చేస్తున్న హరీశ్ రావు.పదేళ్లు మీరు అధికారంలో ఉండి చేసిన మోసాలు దోపిడీలు యావత్ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు.మీలాగా మేము మోసం చేసే వ్యక్తులం కాదు హరీష్ రావు, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, 500 కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, రేషన్ కార్డులు ఇచ్చాం.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఇచ్చిన మాట మేరకు 22 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం.మీలా ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, కేజీ టు పీజీ ఉచిత విద్య, డబుల్ బెడ్ రూమ్ ల పేరిట ప్రజలను మోసం చేయలే.మీరు రుణమాఫీ చేస్తామని నాలుగేళ్లు రైతులను మోసం చేసి, ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తే, మీరు చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది.కొడంగల్ వరకు కాదు..నువ్వు మా దేవరకద్ర నియోజకవర్గానికి రా.. రుణమాఫీ అయిన రైతులను..గ్యారంటీలు అందుకుంటున్న లబ్ధిదారులను చూపిస్తాం, అబద్దాలతో ఇంకెన్ని రోజులు పబ్బం గడుపుతారు హరీష్ రావు.ఇందిరమ్మ ఇండ్ల గురించి కూడా అబద్ధాలు మాట్లాడుతున్నావ్.. ఒక్కసారి గ్రామాల్లోకి రా.. తెలుస్తుంది, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పండగ నడుస్తుంది.రైతు భరోసా విషయంలో కూడా అబద్ధాలు మాట్లాడుతున్నావ్ నీ కండ్లు దొబ్బినవా.. గత సీజన్ లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో మద్దతు ధర ఇచ్చినం, 45 రోజుల్లో బోనస్ డబ్బులు వేసాం.అసెంబ్లీలో ఉతికి ఆరేశామంటూ అవాకులు, చవాకులు పేలుచుతున్నవ్ హరీష్ రావు.. అసలు నువ్వు అసెంబ్లీలో ఎక్కడున్నావ్.. అసెంబ్లీలో నువ్వు అరవడం, పేపర్లు చించడం తప్ప నువ్వు చేసింది ఏమీ లేదు.అసెంబ్లీలో నీ ప్రవర్తన చూసి నీ తోటి సభ్యులే అసహ్యించుకుంటున్నారు. నీకు నువ్వు గొప్పగా ఊహించుకుంటూ.. మేధావిలా ఫీల్ అవుతున్నావ్, నీకంత సీన్ లేదు హరీష్ రావు.కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ నువ్వు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఎవరు అంటూ గూగుల్ ను ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులని వస్తుంది, ప్రపంచంలో అత్యంత అవినీతి పరులు ఎవరు అంటే మీరని వస్తుంది హరీష్ రావు.నీ అవినీతి , రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మీ మామ సైతం నిన్ను పక్కన పెట్టిండు.కళ్యాణ లక్ష్మి చెక్కుల్లో సైతం అవినీతికి పాల్పడ్డారని కాగ్ మిమ్మల్ని ఉతికి ఆరేసింది హరీష్ రావు.గ్రామ సభల్లో ప్రజలు అడ్డుకున్నారు, నిలదీశారు అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నావ్ గ్రామసభల్లో పాల్గొంటే ప్రజల స్పందన నీకు తెలిసేది.గ్రామసభల్లో మేము పాల్గొన్నాం, గ్యారంటీల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ప్రజా పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు, ఇది తట్టుకోలేక కడుపులో విషం పెట్టుకుని తప్పుడు ఆరోపణలు చేస్తున్నావు.పాలమూరు ప్రజల పాలిట నిజమైన శనీశ్వరుడు నువ్వే హరీష్ రావు, జూన్, 11, 2015 నీ మామ పాలమూరు రంగారెడ్డి ని పూర్తి చేస్తానని చెప్పి మూడు సంవత్సరాలల్లో పూర్తి చేయలేదు, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో కూడా పూర్తి చేయలేదు కానీ 2016లో ప్రారంభించిన




కాళేశ్వరాన్ని పూర్తి చేశారు.మామ అల్లుళ్ళకు కాళేశ్వరం పూర్తి చేయడానికి మీకు చేతులు వచ్చాయి కానీ పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయడానికి చేతులు ఎందుకు రాలేదు, ఆనాడు ఇరిగేషన్ మంత్రిగా ఉండి, పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయాలని ఒక్క నాడైనా మీ మామ మీద ఒత్తిడి తెచ్చావా, ఇరిగేషన్ మంత్రిగా ఉండి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ డిపిఆర్ ఎందుకు సమర్పించలేదు హరీష్ రావు.2016 లో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కు సంబంధించి 2017 లో డిపిఆర్ సమర్పించిన మీరు, మీరు అధికారంలో ఉన్న చివరి రోజు నాటికి కూడా పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు డిపిఆర్ ఎందుకు సమర్పించలేదు.పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పేరు మీద దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి దోచుకున్న నల్ల మట్టిలో నీకు కూడా వాటా ఉంది హరీష్ రావు.6 గ్యారెంటీలలో మిగిలిపోయిన హామీలు త్వరలో పూర్తి చేస్తాం, మీరు చేసిన అడ్డగోలు అప్పులకు నెలకు 6000 కోట్ల మిత్తిలు చెల్లిస్తున్న కారణంగా కొన్ని పథకాలు ప్రారంభించడానికి ఆలస్యమైంది.నువ్వు ఇరిగేషన్ మంత్రిగా ఉండి మా నియోజకవర్గంలో కోయిల్ సాగర్ పూర్తిచేసి 50 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని చెప్పి, 50 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు.పదేళ్లు అధికారంలో ఉండి శంకర్ సముద్రం =ఉ= సమస్య పూర్తి చేయలేకపోయారు.పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా అదనంగా నీళ్లు ఇవ్వలేదు.28 వేల కోట్ల అంచనా తో ప్రారంభమైన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నేడు 84 వేల కోట్లకు పెరిగింది.మెయిన్ కెనాల్ కు చేయకుండా ప్రాజెక్టు కట్టిన దుర్మార్గులు మీరు.జూరాలను సోర్సుగా వరద నీటిని వాడుకుంటే.. రోజూ 3 టీఎంసీల చొప్పున 30 రోజుల పాటు 90 టీఎంసీల వరకు నీటిని తరలించే అవకాశం ఉండేది. గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకునే




వెసులుబాటు ఉండేది, 28,000 కోట్ల ఖర్చుతో మొత్తం ప్రాజెక్ట్? పూర్తయ్యేది, 10 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం దక్కేది.కానీ, మీరు సోర్సును శ్రీశైలానికి మార్చడం ద్వారా రోజూ తరలించే నీటి కెపాసిటీ 1.5 టీఎంసీలకు తగ్గింది.కింది నుంచి 245 మీటర్ల ఎత్తు నుంచి నీటిని ఎత్తిపోయాల్సి వస్తుంది తద్వారా ఎత్తు అదనంగా వంద మీటర్లు పెరిగింది, తద్వారా ఇప్పుడు ప్రాజెక్టు అంచనా వ్యయం 84000 వేల కోట్లకు చేరింది, రిజర్వాయర్ల కెపాసిటీ 68 టీఎంసీలకు తగ్గింది. పాలమూరు ప్రాజెక్టుకు బీఆర్ఎస్? ఖర్చు చేసింది కేవలం రూ.26,262 కోట్ల రూపాయలు, డీపీఆర్? సమర్పించే నాటికి ఖర్చు రూ.55,083 కోట్లకు పెరిగిందని అంటే ప్రాజెక్టు పనులు ఎంత శాతం పూర్తయ్యాయో ఇక్కడే అర్థం చేసుకోవచ్చు హరీష్ రావు.ఒక్క పాలమూరు-రంగారెడ్డినే కాదు ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం, పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేస్తాం.మేము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టి మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారు, రాబోయే ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి 2034 వరకు అధికారంలో ఉంటామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జియంఆర్ గారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ గారు, మహబూబ్ నగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముడా చైర్మన్ శ్రీ. లక్ష్మణ్ యాదవ్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి. బి. అనిత మధుసూదన్ రెడ్డి గారు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఫయాజ్ గారు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఆవేజ్ అహ్మద్ గారు, ×చీఖజ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్ గారు, మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ గారు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, సీనియర్ నాయకులు పీర్ మహ్మద్ సాధిక్ గారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి గారు, శెట్టి శేఖర్ గారు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు గౌరవనీయులు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు వారికి, ధర్మారపు బిక్షపతి గారు తమ ఏకైక పుత్రుడు ధర్మారపు శ్రవణ్ కుమార్ వివాహ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ గారితో కలిసి మర్యాదపూర్వకంగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ చీ=జు+ూ డైరెక్టర్ అందే యాకయ్య గారు కూడా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాన్సమ్మ గారిని వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

# సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీ లలో తాగునీటి సమస్య పై మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం

ఎండా కాలంలో సంగారెడ్డి నియోజకవర్గం లో ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు...

అధికారులకు జగ్గారెడ్డి నిర్మల ఆదేశంనాలుగు మండలాలు , రెండు మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులను స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి, నిర్మలఆ ఇబ్బందుల ను తొలగించేందుకు అత్యవసర, శాశ్వత పనుల కోసం అవసరమైన నిధులు తెచ్చేలా కలెక్టర్, ప్రభుత్వానికి నివేదిక ఇస్తానన్న





జగ్గారెడ్డి, నిర్మలసంగారెడ్డి నియోజకవర్గం లో తాగునీటి సరఫరా లో తక్షణ అవసరాల కోసం 71 లక్షల అవసరమని అధికారుల ప్రతి పాదనలుమిషన్ భగీరథ సరఫరా లో ఇబ్బందులు తొలగించేందుకు రూ.3 కోట్ల 70 లక్షల తో ప్రతిపాదనలుతాగు నీటి ఎద్దడి ఉన్న చోట్ల తక్షణమే కొత్త బోర్లు వేయించి నీటి సరఫరా లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి, నిర్మలప్రజలకు తాగు నీరు అందించడం కోసం మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ అధికారులకు సూచనతాగు నీటి సరఫరా అనేది అత్యవసర అంశం.. ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరి అనుమతుల కోసం ఎదురుచూడొద్దు. మీరే నిర్ణయాలు తీసుకోవాలి.... వేసవి కాలం నేపథ్యం లో సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని జగ్గారెడ్డి, నిర్మల అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి పట్టణం రామ్ నగర్ లోని జగ్గారెడ్డి ఇంట్లో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల, రెండు మున్సిపాలిటీ లలోని స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

కంది, సంగారెడ్డి మండలాలు:
కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ లో అత్యవసర పనుల కోసం 18 లక్షలు కావాలని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ ల వంటి పనుల కోసం రూ.2.9 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని, నిధులు మంజూరు చేయించాలని అధికారులు జగ్గారెడ్డి ని కోరారు.

కొండాపూర్ మండలం
కొండాపూర్ మండలం లో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం అత్యవసరంగా 10 లక్షలు అవసరమని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ శాశ్వత పనుల కోసం 80 లక్షల తో ప్రతీపాధనలు సిద్ధం చేశారు.

# ఈ నెల 6 నుంచి హెల్త్ వీక్

**వారం రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు**

**ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం**

**ఈ నెల 6న ఉదయం నెక్లెస్ రోడ్డులో ఈట్ రైట్ వాక్**


**అదేరోజు మధ్యాహ్నం నేచురోపతిలో మిల్లెట్ మేళా**

**ఈ నెల 7న 871 మంది డాక్టర్లకు నియామక పత్రాలు**

**అదే రోజు కేన్సర్ రిజిస్ట్రీ ప్రారంభించనున్న మంత్రి**

**నిమ్స్‌లో అందుబాటులోకి రానున్న ా×చీూజ సేవలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకూ హెల్త్ వీక్ నిర్వహించనున్నారు. హెల్త్ వీక్‌లో రోజువారీగా నిర్వహించనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో శనివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హెల్త్ వీక్‌లో చేపట్టనున్న కార్యక్రమాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేలా, ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు. హెల్త్ వీక్‌లో ప్రతి రోజు ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే కార్యక్రమాల వివరాలను సమీక్షించిన మంత్రి, అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. హెల్త్ వీక్‌లో భాగంగా నిర్వహించే అన్ని కార్యక్రమాల్లోనూ విద్యార్థులు, మహిళలు, యువతను చేయాలని మంత్రి సూచించారు.ఆహార నాణ్యత ప్రాముఖ్యతను తెలిపేలా ఏప్రిల్ 6న ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే నిర్వహించనున్నారు. ఆరోజు ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ వద్ద ఈట్ రైట్ వాక్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3.00 నుంచి నేచురోపతి హాస్పిటల్‌లో 40 స్టాళ్లతో మిల్లెట్ మేళా నిర్వహించనున్నారు. ఇదే కార్యక్రమంలో ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు సర్టిఫికేట్ల పంపిణీ, హైజీన్ రేటింగ్ సర్టిఫికేట్ల పంపిణీ చేపట్టనున్నారు. జిల్లాల్లో కూడా ఉదయం ఈట్ రైట్ వాక్‌లు, మధ్యాహ్నం ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. కేన్సర్ పేషెంట్లకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌లో ఏర్పాటు చేసిన



అధునాతన ా×చీూజ యంత్రాన్ని ఉదయం 10 గంటలకు మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.

# జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి గారిని సన్మానించిన హబ్సీగూడ నేతలు

హబ్సీగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బనపల్లి సుధాకర్ రెడ్డి గారికి జిల్లా స్థాయి పదవి దక్కింది. సుదీర్ఘకాలం పాటు ఆయన పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం ఆయన్ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించింది. ఈ మేరకు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హబ్సీగూడ డివిజన్ నాయకులు సుధాకర్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి ఆయన్ను ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, స్టేట్ ఎస్సీ సెల్ సెక్రటరీ సాల్మన్ బాబు, హబ్సీగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు రాజన్న, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని విజయ విహార్ నందు తిరుమలగిరి సాగర్ భూ పైలట్ ప్రాజెక్ట్ సంబంధించిన రివ్యూ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎల్పీ నేత గౌరవ శ్రీ కుందూరు జానారెడ్డి గారు నల్గొండ జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ చంద్రశేఖర్ ఐఏఎస్ గారు మరియు జాయింట్ కలెక్టర్ గారితో పాటు హాజరై భూములకు సంబంధించిన సమస్యలను వివరించి, వాటి పరిష్కారాలను వెంటనే నివృత్తి చేయాలని ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండలంలో గొడ్డుమడకకు చెందిన నూతన వధూవరులను (అల్వాల శ-రోడ్ శుభం ఫంక్షన్హాల్ నందున )ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నందు హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా,వారు మాజీ సీఎల్పీ నేత గౌరవ శ్రీ కుందూరు జానారెడ్డి గారిని కలిసి,వారి సమక్షంలో కేక్ కట్ చేసి పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్న,వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండలంలో గొడ్డుమడకకు చెందిన నూతన వధూవరులను (అల్వాల శ-రోడ్ శుభం ఫంక్షన్హాల్ నందున )ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.

## ప్రియమైన బంధుమిత్రులారా!!!

## శ్రేయోభిలాషులారా!!!!



మా ప్రథమ కుమారుడు చి. సూర్య విక్రమాదిత్య - చి.ల.సౌ. సాక్షి ల వివాహం గత నెల మార్చి 5 న హైదరాబాద్ లో జరిగింది. వివాహానంతరం రేపు ది 05.04.2026 ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని గ్రీన్ హిల్స్,్హా= కాలనీ రోడ్ నందు మన వారందరి కోసం రిసెప్షన్ ఏర్పాటు చేశాం కనుక మీరందరూ వచ్చేసి వధూవరులను ఆశీర్వదించి ప్రేమతో ఏర్పాటు చేసిన విందు చేసి ఆనంద క్షణాలను మాతో పంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం...

మీ...

భట్టి విక్రమార్క మల్లు ఙఎ.జవీ తెలంగాణ
నందిని విక్రమార్క మల్లు



**పెద్దపల్లి జిల్లా**


గోదావరిఖనిలో పర్యటించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్థానిక అడ్డగుంటపల్లిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురు మధును పరామర్శించిన మంత్రిఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్న మధు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివేక్ అభిమానులు


# భీమ్ దీక్ష ఆరోగ్య జాతరను విజయవంతం చేయండి

## స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి

సూర్యాపేట, ఏప్రిల్ 4, అన్వేషనేత్రం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించే భీమ్ దీక్ష ఆరోగ్య జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వేరో నెట్వర్క్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... దేశ చరిత్రలో ప్రజా సంక్షేమానికై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశించిన మార్గంలో పయనిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడతామన్నారు. భీమ్ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య జాతరను విజయవంతం చేయడం ద్వారా ప్రజల్లో అక్షరం, ఆరోగ్యం, ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించడం, మరియు అంబేద్కరిజం స్ఫూర్తితో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ (రిటైర్డ్) ముఖ్య అతిథులుగా హాజరయ్యే ఈ కార్యక్రమానికి స్వేరో నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బల్గురి దుర్గయ్య, వైస్ చైర్మన్ బాల ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తినీ వీరయ్య, జనరల్ సెక్రెటరీ దారమల్ల ప్రకాష్, హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ నరసయ్య,జిల్లా నాయకులు దాసరి శ్రీను, మాతంగి రాములు,కొండగడుపుల ఎల్లయ్య, చెరుకుపల్లి లక్ష్మణ్, బొడ్డు వెంకట్,పెరిక పద్మ, పెరుమాళ్ళ సునీత,చింతకుంట్ల కనక మహాలక్ష్మి, బత్తిని సరిత తదితరులు పాల్గొన్నారు.












నకిరేకల్ నియోజకవర్గం :

మహిళల ఆరోగ్య రక్షణకు, ముఖ్యంగా సర్వికల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించేందుకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ (ఉూఖీూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ూఎ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమం పోస్టర్‌ను నేడు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అవిష్కరించారు.







**నకిరేకల్ :-అన్వేషనేత్రం ప్రతినిధి**

1).కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన మారం రేణుక గారు మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి., 2).నకిరేకల్ పట్టణానికి చెందిన కాసుల మధు గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన., ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



**నకిరేకల్ :-**

నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది శ్రీ పూజర్ల శంభయ్య గారిని, అలాగే నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన., గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



**నకిరేకల్ నియోజకవర్గం :-**

కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఫన్నీ యాదవ్, లక్కీ యాదవ్ గారి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



హైదరాబాద్ :-

ఉప్పల్ లో జరిగిన కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన కంచర్ల మహేందర్ రెడ్డి గారి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమనికి హజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన., గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు





**నకిరేకల్ :-**

నకిరేకల్ పట్టణంలోని శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కందాల సత్తిరెడ్డి గారు మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేసి, ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.



**నకిరేకల్ నియోజకవర్గం :-**

చిట్యాల పట్టణానికి చెందిన కొల్లా నాగరత్నమ్మ గారు నిన్న అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.





శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కప్పల సైదులు కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.,
2).చిట్యాల పట్టణానికి చెందిన జెల్లా రవీందర్ కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు




# నూతన వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే











**నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషనేత్రం ప్రతినిధి**

నకిరేకల్ నియోజకవర్గంలో నూతన వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ నర్సయ్య ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించారు. నకిరేకల్ పట్టణంలోని పటేల్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ూఖా షోరూమ్‌ను ప్రారంభించి అభినందనలు తెలిపారు. కేతేపల్లి ఇనుపాముల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "కాఫీ" షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్న వ్యాపారాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకవంటివని, యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని ఆకాంక్షించారు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# ఐపీఎల్ తరహాలోనే ఎంపీఎల్ టీ20 2026 వేలం

మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ కోసం నిర్వహించిన ప్లేయర్స్ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది. మొత్తం 10 ఫ్రాంచైజీలు పాల్గొన్న ఈ వేలంలో 243 మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ప్రముఖ వేలం నిర్వాహకుడు చారు శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియ పూర్తిగా ఐపీఎల్ తరహాలోనే సాగడం విశేషం. ఈసారి లీగ్‌లోకి కొత్తగా రాయల్ నిమార్ ఈగల్స్, మాళ్వా స్టాలియన్స్, ఉజ్జయిన్ ఫాల్కన్స్ జట్లు ప్రవేశించడంతో పోటీ మరింత తీవ్రమైంది. వెంకటేష్, రజత్ పాటిదార్, అనికేత్ వర్మ, ఆశుతోష్ శర్మ వంటి ఎంపీఎల్ 'గ్రేడ్ ఏ' ఆటగాళ్లను తమ జట్లలో చేర్చుకోవడానికి పలు జట్లు పోటీపడ్డాయి. ఐపీఎల్ జట్టు 'ఢిల్లీ డేర్‌డెవిల్స్' స్టార్ ఆటగాడైన ఆశుతోష్ శర్మ ఎంపీఎల్ వేలంలో పాల్గొనడం ఇదే మొదటిసారి. ఈ ప్లేయర్ కోసం అన్ని జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. 'మల్వా స్టాలియన్స్' జట్టు రూ. 15 లక్షల బిడ్‌ను దాఖలు చేసి, ఆశుతోష్ శర్మను ఈ సీజన్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా మార్చింది. ఆ తర్వాతి స్థానాల్లో అక్షత్ రఘువంశీ రూ. 13.80 లక్షలకు, అనికేత్ వర్మ రూ. 13.20 లక్షలకు, శివాంగ్ కుమార్ రూ. 13 లక్షలకు, మంగేష్ యాదవ్ రూ. 12 లక్షలకు, మాధవ్ తివారీ రూ. 10.60 లక్షలకు, సారాంశ్ జైన్ రూ. 9.60 లక్షలకు ('రాయల్ నిమార్ ఈగల్స్' జట్టు ద్వారా) అమ్ముడయ్యారు. కేవలం సీనియర్లే కాకుండా, అండర్-19, దేశవాళీ టోర్నీల్లో రాణించిన యువ ఆటగాళ్లకు ఈ వేలం ఒక బంగారు అవకాశంలా మారింది. కేటగిరీ-సీ, డీలో ఉన్న వర్ధమాన క్రికెటర్లను సైతం జట్లు మంచి ధరలకు కొనుగోలు చేశాయి. ముంబై ఇండియన్స్, ఆర్సీబీ వంటి ఐపీఎల్ జట్లలో ఆడిన అనుభవం ఉన్న ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ సంవత్సరం మధ్యప్రదేశ్ క్రికెట్ లీగ్ లో మూడు కొత్త జట్లు చేరాయి. ఇవి మల్వా, నిమార్, ఉజ్జయిని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అదనంగా, రెండు కొత్త మహిళల జట్లు కూడా చేరాయి.ఎంపీసీఏ అధ్యక్షుడు మహానార్యమన్ సింధియా వేలం ప్రక్రియను ప్రారంభించారు. ఫ్రాంచైజీ యజమానులను, హాజరైన వారందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ, మధ్యప్రదేశ్‌లో క్రికెట్ ప్రతిభను గుర్తించడానికి, వారికి ఒక వేదికను కల్పించడానికి ఎంపీఎల్ ఒక అద్భుతమైన మాధ్యమంగా పరిణమించిందని ఆయన పేర్కొన్నారు.


## వైభవ్ సూర్యవంశీని భారత

# జట్టులోకి తీసుకోవద్దు..

## అశ్విన్ సంచలన వ్యాఖ్యలు.!


చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసిన వైభవ్ ఆటతీరుకు అందరూ ఫిదా అయ్యారు. ఈ ప్రదర్శన తర్వాత అతడిని జాతీయ జట్టులోకి 'ఫాస్ట్ ట్రాక్' చేయాలని కొందరు నిపుణులు కోరుతున్నారు. అయితే, తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. వైభవ్‌పై ఇప్పుడే అంచనాల భారం వేయవద్దని సూచించాడు."అతనికి ఇప్పుడే లక్ష్యాలు నిర్దేశించకండి. అతను ఇంకా పిల్లాడే. ఒకవేళ ఎంఎస్ ధోనీ 44 ఏళ్ల వరకు ఆడితే, వైభవ్ 40 ఏళ్ల వరకు ఆడినా అతనికి ఇంకా రెండున్నర దశాబ్దాల క్రికెట్ కెరీర్ మిగిలి ఉంది. అతడిని ప్రశాంతంగా వదిలేయండి, సమయం వచ్చినప్పుడు అతనే తన సత్తాతో భారత జట్టులోకి వస్తాడు. అతను టీమ్ ఇండియాకు ఆడటంలో సందేహం లేదు, కానీ అంత తొందర ఎందుకు?" అని అశ్విన్ ప్రశ్నించాడు. తన మాజీ జట్టుపై వైభవ్ చేసిన దాడిని అశ్విన్ కొనియాడాడు. వైభవ్ బ్యాట్ స్పీడ్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని, అతని వద్ద ఉన్న ఆత్మవిశ్వాసం అసాధారణమని పేర్కొన్నాడు. 15 ఏళ్లు నిండిన కొద్ది రోజుల్లోనే, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది తన వయస్సును స్కోరు బోర్డుపై చూపించాడని చమత్కరించాడు. "వైభవ్ దాటికి సీఎస్‌కే బౌలర్ల వద్ద సమాధానం లేదు. మైదానంలో వారు పూర్తిగా డీలా పడిపోయారు. రాజస్థాన్ రాయల్స్ ఈ ప్రదర్శన ద్వారా తాము కూడా ఈ టోర్నీలో అత్యంత శక్తివంతమైన జట్టు అని చాటిచెప్పారు" అని అశ్విన్ విశ్లేషించాడు. ఫ్రాంచైజీ క్రికెట్ నుంచి అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం అనేది పెద్ద సవాల్ అని అశ్విన్ గుర్తు చేశాడు. ఒత్తిడిని తట్టుకోవడం, నిలకడగా రాణించడం, వివిధ పరిస్థితులకు అనుగుణంగా మారడం నేర్చుకోవడానికి సమయం పడుతుందన్నాడు. వైభవ్ లాంటి అరుదైన ప్రతిభను అతిగా ఒత్తిడికి గురిచేయకుండా, సహజంగా ఎదిగేలా చూడటమే భారత క్రికెట్‌కు మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు. తొలి మ్యాచ్‌లో ఘనవిజయం సాధించిన రాజస్థాన్ రాయల్స్, ఇప్పుడు తమ రెండో మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది. ఏప్రిల్ 4న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ తన జోరును కొనసాగిస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక





# సినిమా
CINEMA



# ఏడేళ్ల కల సాకారం కాబోతోంది

## రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ


బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.

# వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగుతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.

# రామాయణ టీజర్ విడుదల

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434